## రమణీయం.. కమనీయం.. స్వామివారి కళ్యాణం..

- కన్నుల పండువగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం
- 2న స్వామివారి రథోత్సవం వేడుకలు
- తరలిరానున్న భక్తజనం




వివరాలు 2లో

www.aksharamtelugudaily.com
సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
మంగళవారం, 28 నవంబర్ 2023 పేజీలు : 10

## అబ్ కి బార్ కొత్తగూడెంమే

# కిస్కి సర్కార్..




- ఈ సారి అసెంబ్లీలో అడుగుపెట్టే నేత ఎవరో..?
- కొత్తగూడెం నియోజకవర్గం లో ముగ్గురు బలమైన నేతల మధ్య పోటీ
- పోలింగ్‌కు కేవలం 20 గంటల సమయం ఉండడంతో కొత్తగూడెం లో హైటెక్షన్
- కేసీఆర్ పథకాల తోనే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా ...
- గత అభివృద్ధి పెరు చెప్పుకుని ప్రచారంలో ముందుకెళుతున్న జలగం
- కొత్తగూడెం చుట్టూ ఉన్న సమస్యల పరిష్కారాలు తనతోనే సాధ్యమని కాంగ్రెస్ మిత్రపక్షాలు బలపర్చిన కూనంనేని దూకుడు

రాజకీయ వారసులుగా ,రాష్ట్ర రాజకీయాల్లో నేతలుగా ,రాజకీయ పండితులుగా అనుభవాలు పుష్కలంగా ఉన్న నాయకులు...నియోజకవర్గ ప్రజలతో సంబంధాలు మెండు... నిత్యం ప్రజల మధ్యే తిరిగిన అనుభవం అందులో ఇద్దరిది... ప్రతి గడపా ప్రతి పల్లె గుర్తు పట్టేంతగా ముఖపరిచయం ఉన్నా నాయకులు ... అందరూ రాజకీయ విద్యావంతులే... ఇది ప్రస్తుత కొత్తగూడెం నియోజకవర్గంలో రెండు ప్రధాన పార్టీలు ఒక ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ పడుతున్న ముగ్గురు దిగ్గజ ఎమ్మెల్యే అభ్యర్థుల అనుభవాల బయోడేటా....

### ఒక సారి మంత్రిగా పనిచేసిన అపార అనుభవమున్న బీఆర్ఎస్ అభ్యర్థి వనమా

కొత్తగూడెం నియోజకవర్గంలో నాలుగు సార్లు ఎమ్మెల్యే గా ఒకసారి మంత్రిగా పనిచేసి అపార అనుభవం ఉన్న బీఆర్ఎస్ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు. ఆయనను నియోజవర్గంలో గుర్తు పట్టని వారంటు ఎవరు ఉండరు. ఆయన కొత్తగూడెం అభివృద్ధి కొరకు కోట్ల నిధులు

మిగతా2 లో..

2లో..

## రైతుబంధుతో ప్రభుత్వం

# రైతులను ఆదుకుంది

\- రాష్ట్ర మంత్రి కేటీఆర్



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా)అక్షరం న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల ప్రచారం లో భాగంగా సోమవారం రోజు రాష్ట్ర మంత్రి, బీ.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సుల్తానాబాద్ పట్టణం లో భారీ రోడ్ షో ద్వారా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తమ ప్రభుత్వం రైతు బందు పథకం తో రైతులను ఆదు కుంటుందని అన్నారు. ముఖ్యమంత్రి కే.సీ.ఆర్. ఇప్పటికే 11 సార్లు రైతుబంధు ఇచ్చారని తెలిపారు.తమ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే మహిళకు మూడు వేల రూపాయలు,400 రూపాయలకే సీలిండర్, తెల్ల రేషన్ కార్డు గల వారందరికి సన్న బియ్యంతో పాటు ఐదు లక్షల రూపాయల బీమా అందిస్తామన్నారు. ఈ రోడ్ షోలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, ఎంపీ వెంకటేష్ నేత, ఎం.పీ.పీ. బాలాజి రావు, ముత్యం సునీతా రమేష్ గౌడ్, పారుపెల్లి గునపతి, డాక్టరు ఐలా రమేష్,పురం ప్రేమ్ చందర్, బుర్ర శ్రీనివాస్ గౌడ్. తో పాటు, నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్య లో పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మితే అరిగోస తప్పదు..

- తెలంగాణ కు మంచి చేసింది కేసీఆర్
- రైతాంగానికి అండగా నిలిచింది తెలంగాణ ప్రభుత్వం
- పెద్దంపేట కుర్సీకం భూములకు పట్టాలిచ్చిన ఘనత సిఎం కేసీఆర్
- కారు గుర్తుకు ఓటు వేయండి అభివృద్ధిని కొనసాగించండి
- రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/అక్షరం న్యూస్:** తెలంగాణ కు మంచి చేసింది సిఎం కేసీఆర్ మానవీయ కోణంలో ఆలోచన చేసే మనసున్న మారాజు సీఎం కేసీఆర్ అని రామగుండం శాసన సభ్యులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు.అదివారం రాత్రి అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి,పేద్దంపెట గ్రామాల్లో ప్రజా అంకిత యాత్ర లో భాగంగా నిర్వహించిన ఎన్నికల ప్రచారం లో రామగుండం ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ తో పాటు నాయకులు కౌశిక హరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ను నమ్మితే అరిగొస పడుతామని అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చి దొంగ మాటాలు చెప్పి ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నరని వారి మాటాలు నమ్మవద్దన్నారు.దశాబ్దాల కాలంగా పేద్దంపేట రైతులు ఎదురుచూస్తున్న కుర్సీకం

మిగతా2 లో..



## పోలింగ్ ఏర్పాట్లు

# పకడ్బందీగా పూర్తి చేయాలి

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్
- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- పోలింగ్ అనంతరం ఈవిఎం యంత్రాల తరలింపుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

2లో



# అబ్ కి బార్ కొత్తగూడెంమే కిస్కి సర్కార్

(మొదటి పేజీ తరువాయి)

సాధించారు. కొత్తగూడెం ప్రజల చిరకాల వాంఛ సొంతింటి కల అలాంటి కలను సాకారం చేసేందుకు జిఓ 76 తెచ్చి సుమారు13 వేల పై చిలుకు కుటుంబాలకు ఇండ్ల పట్టాలు అందించి సొంతింటి హక్కుదారు కల సాకారం చేశారు. 2018 లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి జలగం వెంకట్రావు పై గెలుపొందారు. అనంతరం కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టలో చేరి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కౌన్సిలర్లను గెలిపించి చైర్ పర్సన్ ను బీఆర్ ఎస్ కు అందించారు . రాజకీయాల్లో అపార అనుభవం ఉన్న వనమా ఏ ఎన్నికలైన తన మార్క్ విజయాలు అందించారు . కానీ ఆయన కుమారుడు పై వచ్చిన ఆరోపణలు ఆయనముందు సవాళ్ళను విసిరాయి. అయినా వనమా సోదరభావం ఆయన కలుపుగోలుతనం నియోజకవర్గ ప్రజలకు దెగ్గర చేసిందని అనడం అతిశయోక్తి కాదు.

**పిలిస్తే పలికే నాయకుడు సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావు..**

కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పనిచేసి అ-పార అనుభవం ఒకవైపు గెలిచినా ఓడినా ప్రజల సమస్యల్లో తాను ఒక్కడినై పిలిస్తే పలికే ,ప్రజల సమస్యలపై పోరాటాలు చేసే కాంగ్రెస్, టిజెఎస్, టిడిపి మిత్రపక్షాలు బలపర్చిన సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావు. కొత్తగూడెం నుంచి రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. కొత్తగూడెం నుంచి తెలంగాణ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా కీలక పాత్ర పోషించిన కూనంనేని ప్రస్తుతం కాంగ్రెస్ ,టిడిపి ,టీజేఎస్ ,ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి గా కొత్తగూడెం నుంచి పోటీచేస్తున్నారు.

ఆయన ఎమ్మెల్యే గ ఉన్నసమయంలోనే కొత్తగూడెం కు బైపాస్ రోడ్డు అవసరమని గుర్తించి బైపాస్ రోడ్డు పనులను ప్రారంభించారు. ఆయన హయాంలో కూడా ఇండ్ల పట్టాల పంపిణీ జరిగింది. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పెదా ధనిక అనే తేడా లేకుండా అందరితో కలిసి మెలిసి ఉండి అనేక కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి పేదల పక్షాన ఎల్లప్పుడూ ఉంటూ పోరాటాలు చేసే వ్యక్తిగా ఆయనకు నియోజకవర్గ ప్రజల్లో మంచి పేరుంది.

**మాజీ సీఎం జలగం వెంగళరావు రాజకీయ వారసుడు జలగం వెంకట్రావు..**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 2014న జరిగిన ఎన్నికల్లో అప్పటి టీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఒకే ఒక్కఎమ్మెల్యే అభ్యర్థి జలగం వెంకట్రావు ,మాజీ సీఎం జలగం వెంగళరావు మార్క్ రాజకీయాలను ఒంటబట్టించుకుని జలగం కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు కొత్త ఐనా అప్పుడు ప్రజలు మార్పు కోరుకున్నారు. ఆయాను గెలిపించారు. ఎమ్మెల్యేగా ఆయన గెలిచిన తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. కానీ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో లేరని, సంస్యలతో వచ్చిన ప్రజలను వాట్సాప్ ,మెయిల్ ,మెసేజ్ ద్వారా తెలియపర్చలని క్యాంపు కార్యాలయంలో బహిరంగ బోర్డులు పెట్టడంతో నియోజకవర్గ ప్రజల్లో అసంతృప్తి ఉంది. అంతే కాకుండా ఇండ్ల పట్టాల విషయంలో అప్పటివరకు ఉన్న జిఓ 373 ని రద్దు చేయించి జిఓ 171 తెచ్చి ఒక్క ఇంటికి కూడా పట్టా రిజిస్ట్రేషన్ చేయించలేదని ,కొన్ని వేల స్థలాలకు ప్రభుత్వ భూమి అని బోర్డులు పాతించారని ,తర్వాత అతని అనుచర వర్గం సెటిల్మెంట్లతో తొలగించారని అపవాదు వచ్చింది. కొత్త ఇంటి నెంబర్లు ఇవ్వక పోగా ఉన్న ఇంటి నెంబర్లు రద్దు చేసారని అపవదుతో తీవ్ర వ్యతిరేకత ఉంది .కొత్తగూడెం యువతకు ఉద్యోగ అవకాశాలకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ,సెంట్రల్ పార్క్ తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ప్రస్తుతం ఆయన ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ నుంచి పోటీ చేస్తున్నారు. కానీ 2018 లో అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి వనమా చేతిలో ఓటమి పాలైన జలగం తర్వాత నియోజకవర్గం వైపు చూడకుండా ప్రజల సమస్యలపై స్పందించలేదంటూ ఒక అపవాదు , ఆయనను ప్రత్యర్థులు టూరిస్ట్ నేతగా పిలుస్తుంటారు. ఈసారి జరిగే పోటీలో ఎవరు ఫస్ట్ ఎవరు రన్నర్లు అనే విషయంలో నియోజకవర్గ ప్రజలకు, రాజకీయ విశ్లేషకులకు తలలు పట్టుకుంటున్నారు. పోలింగ్ కు ఇంకా48 గంటల సమయంలో ఉండడంతో తో ఇముగ్గరి నేతల భవిష్యత్తు పై గత రెండు రోజుల నుంచి నియోజకవర్గ ప్రజల్లో చర్చనీయాంశంగా మారారు. ఎక్కడ చూసినా ఈ ముగ్గరిపైనే ప్రధానంగా చర్చ జరుగుతోంది.

**సోషల్ మీడియా లో హాట్ టాపిక్ గా ,హాట్ హాట్ గా ఈ ముగ్గరు నేతల ప్రచారం..**

ఎక్కడా లేని విధంగా ముగ్గరు బలమైన అభ్యర్థులు పోటీ పడుతున్న నియోజకవర్గంగా కొత్తగూడెం నియోజకవర్గం అని చెప్పొచ్చు. సోషల్ మీడియాలో మా నాయకుడిదే విజయం ఆటే మా నాయకుడే అనే రేంజ్ లో సోషల్ మీడియాలో హాట్ హాట్ గా ప్రచారం సాగుతోంది. ఈసారి ప్రచారంలో పంథా మార్చిన పార్టీలు సోషల్ మీడియా వేదికగా వాట్సప్ గ్రూప్ లను క్రియేట్ చేసి మీడియా ఇంచార్జ్ లను పెట్టి మరి ప్రచారంలో దూకుడు పెంచాయి. ఇందులో ఎమోజీల పాత్ర అమోఘం. ముగ్గరూ కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు ఏమి కావాలో తెలిసిన అభ్యర్థులేనందున పోటీ తీవ్రంగా ఉంటుందని గెలుపు ఎవరిదో స్పష్టంగా చెప్పలేమని రాజకీయ విశ్లేషకులు చేతులెత్తేస్తున్నారు. ఐదు సంవత్సరాలు తమకు అన్నివేళలా అందుబాటులో ఉన్న నాయకుడినే ఎన్నుకుంటారని చర్చ జరుగుతోంది.

# కాంగ్రెస్‌ను నమ్మితే అరిగోస తప్పదు..





(మొదటి పేజీ తరువాయి)

భూములకు పట్టాలు అందించిన ఘనత సిఎం కేసీఆర్ ది అని అన్నారు. ఈ ప్రాంత ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలువాలని మీ రుణం తీర్చుకోవడానికి మెడికల్ కళాశాల ఎర్పాటు చేయుంచానని అన్నారు.జిల్లా కెంద్రాల్లో మెడికల్ కళాశాలలు ప్రభుత్వం మాంజూరు చేసినసందర్భంలో సిఎం కేసీఆర్ ని ఓప్పించి మెప్పించి మెడికల్ కళాశాల ను 500 కోట్ల తో ప్రారంభించి కార్పోరేట్ వైద్యం పేద కుటుంభాలకు అందుబాటులోకి తెచ్చామన్నారు.నా ఆడబిడ్డలంతా ఆరోగ్యాల పట్ల శ్రద్ద వహించాలన్నారు. 6నెలలకోసారి మహిళలు వైద్య పరిక్షలు చేయుంచు కోవాలనీ మెడికల్ కళాశాలను సద్వినియోగం చేసుకో వాలన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళ పేరిట పథకం తీసుకువచ్చిందన్నారు. రామగుండం లో జరిగిన అభివృద్ధి చూసి బీ.ఆర్.ఎస్ పార్టీ కి వస్తున్న అదరణ చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ దుర్మార్గమైన ప్రచారాలు చేస్తుందన్నారు.తెలంగాణ భవితకు భరోసా గా సబ్బండ వర్గాలు లబ్ధి చేకూరేలా టిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రూపోందిచారని ప్రజా ఆమోదయోగ్యమైన మేనిఫెస్టో లో ప్రకటించిన దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజహిత మ్యానిఫెస్టో రూపొందించారని,రైతు బంధు ఎకరాకు ఏడాదికి రూ.16,000, తెల్ల కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా పథకం,ఒక కుటుంబానికి 4000 రూపాయలు భీమా చెల్లించి ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పన,తెలంగాణ అన్నపూర్ణ పథకం ద్వారా ప్రతి రేషన్ కార్డు దారునికి సన్న బియ్యం పంపిణీ,ఆసరా పింఛన్లు రూ.5 వేలకు పెంపు,వికలాంగుల పింఛన్ 6 వేలకు పెంపు,సౌభాగ్య లక్ష్మీ పథకం అర్హులైన ప్రతి మహిళకు నెలకు రూ.3 వేలు అర్హులైన లబ్ధిదారులకు రూ.400 రూపాయలకే సిలిండర్ ఆరోగ్యశ్రీ పరిమితి 15 లక్షలకు పెంపు చేయడం జరిగిందన్నారు.ప్రజలందరు మళ్లీ తమకు మద్దతూగా నిలువాలనీ కారు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమం లో జడ్పీటీసి ఆముల నారాయణ,వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి, మహేందర్ రెడ్డి,నాయకులు కౌశిక హరి,గోపు అయులయ్య యాదవ్,సర్పంచ్ బండారి ప్రవీన్, భాగమ్మ,గురువయ్య,ఎంపీటీసీ కొలిపాక శరణ్య, మధుకర్ రెడ్డి,జిల్లా కో ఆప్షన్ సభ్యులు దివాకర్, మండల కో ఆప్షన్ సభ్యులు గౌస్ పాషా నాయకులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## పోలింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి

**పెద్దపల్లి, ప్రతినిధి / అక్షరం న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జిల్లాలో పకడ్బందిగా నిర్వహించేందుకుఅవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈవిఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ,లి ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళలు, యువత, దివ్యాంగులను పోలింగ్ లో భాగస్వామ్యం చేసేలా, ఆ సందేశం స్పష్టంగా తెలిసేలా మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రచార సమయం పెద్దపల్లి, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో నవంబర్ 28 సాయంత్రం 5 గంటలకు, మంథని నియోజకవర్గంలో సాయంత్రం 4 గంటలకు ముగుస్తుందని, అనంతరం 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాల్సి ఉంటుందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారులు సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలని అన్నారు. పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ కు ఈ.వి.ఎం. యంత్రాల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని అన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహించాలని, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని, జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సి.హెచ్. మధుమోహన్, మంథని రిటర్నింగ్ అధికారి వి.హనుమా నాయక్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రమణీయం.. కమనీయం.. స్వామివారి కళ్యాణం..

**పెద్దపల్లి ప్రతినిధి (అక్షరం న్యూస్):** పెద్దపల్లి మండలం అం దేవుని పల్లి గ్రామంలో గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో లో స్వామి వారి కళ్యాణం నిర్ణయించిన ముహూర్తానికి కన్నులపండువగా జరిగింది. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ఆవరణంలో కళ్యాణ మండపంలో కళ్యాణ వేడుకలు ఆలయ ప్రధానార్చకులు కొండపాక లక్ష్మీనరసింహాచార్యులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిత్యార్చన భగవత్ పుణ్యాహవచనం అంకురార్పణం దేవత ఆహ్వానం ధ్వజారోహణం నివాసం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి కల్యాణానికి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి వేడుకల్లో పాల్గొని స్వామి వారికి కానుకలు చెల్లించుకున్నారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ముద్దసాని శంకర్ గ్రామ సర్పంచ్ రాయ్ శెట్టి కిషన్ ఎంపీటీసీ పందిల్ల లక్ష్మణ్ అందువల్లపల్లి గ్రామ సర్పంచ్ కారే శారద-శ్రీనివాస్, ఉప సర్పంచ్ తలారి స్వప్న సాగర్ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా దేవాలయ ఆవరణలో వచ్చిన భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తుల సౌకర్యార్థం ఆలయ ఆవరణలో చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. అలాగే భక్తుల రద్దీ నియంత్రించేందుకు పెద్దపల్లి సిఐ అనిల్ కుమార్, పెద్దపల్లి ఎస్ఐ మహేందర్, బసంత్ నగర్ ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. డిసెంబర్ 2న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవం వేడుకలు జరగనున్నాయి. ఈ వేడుకలకు తెలంగాణ చత్తీస్గఢ్ మధ్యప్రదేశ్ మహారాష్ట్ర ప్రాంతాలనుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశాలున్నాయి. అందుకు అవసరమైన ఏర్పాట్లు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్నారు.

## బీఎస్పీ గెలిస్తే రాష్ట్రంలో ప్రజాపాలన వస్తుంది

- ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 27 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణం 8వవార్డ్ చందపల్లిలో గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ బీఎస్పీ గెలిస్తే రాష్ట్రంలో ప్రజాపాలన వస్తుంది అన్నారు. తెలంగాణాలో నిరుద్యోగుల పక్షాన, రైతుల పక్షాన నిలబడిన ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అన్నారు. నియోజకవర్గం లో ఎక్కడ సమస్య ఉన్న ప్రజల పక్షాన పోరాడుతూ ఇంత దూరం వచ్చానన్నారు ఈ ఒక్కసారి అవకాశం ఇస్తే మీ సేవకురాలిగా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతా అన్నారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మండల మాజీ జడ్పిటిసి ఈర్ల కొమరయ్య, 8వ వార్డ్ కౌన్సిలర్ బొంకురి భాగ్యలక్ష్మి సురేందర్ సన్నీ, పోతని పురుషోత్తం, బీఎస్పి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 29, 30న పత్రికలలో జారీ చేసే ఎన్నికల సంబంధిత ప్రకటనలకు ఎంసిఎంసి అనుమతి తప్పనిసరి

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్
- నిర్దేశించిన 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాలి



**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -27 అక్షరం న్యూస్:** నవంబర్ 29, 30న పత్రికలలో ఎన్నికలకు సంబంధించిన ప్రకటనల జారీ కోసం ముందస్తుగా జిల్లా కేంద్రం లోని ఎంసిఎంసి అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపా రు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం మంథని నియోజకవర్గంలో పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి అనగా నవంబర్ 28 సాయంత్రం 4 గంటల నుంచి, రామగుండం, పెద్దపల్లి నియోజకవర్గంలో నవంబర్ 28 సాయంత్రం 5 గంటల నుంచి సైలెన్స్ పీరియడ్ పాటించాలని, సైలెన్స్ పిరియడ్ లో ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలు లేదని, ఫలితాల వివరాలను వెల్లడించడం, పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లడం నిషేధించినందున, ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# బిజెపిని ఓడిస్తేనే రాజ్యాంగాన్ని కాపాడుకోగలుగుతాం


- కల్లెపల్లి అశోక్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి
- దళితుల సమస్యలను ఎన్నికల మ్యానిఫెస్టోలలో చేర్చాలి
- కెవిపిఎస్ఆధ్వర్యంలో పెద్దపల్లి లో కోటి సంతకాల సేకరణ




**పెద్దపల్లి టౌన్ నవంబర్ 27 అక్షరం న్యూస్:** భారత రాజ్యాంగ స్థానంలో మను అధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్న బిజెపిని తిరిగి అధికారంలో రాకుండా ఓడించడం ద్వారానే రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని అట్టడుగు వర్గాలైన దళితుల్లో చైతన్యం కల్పించడం కోసం ప్రజా సంఘాలు సమాజిక సంఘాల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ అని కల్లెపల్లి అశోక్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పిలుపునిచ్చారు సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రం కెవిపిఎస్ కార్యాలయం వద్ద కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ వారు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల మీద పెద్ద ఎత్తున దాడులు దౌర్జన్యాలు పెరిగాయని అన్నారు బాధితులకు రక్షణగా నిలవాల్సిన ప్రభుత్వం దాడులు దౌర్జన్యాలకు తెగబడుతున్న పెత్తందారులకు కొమ్ముకాస్తున్నది భారత రాజ్యాంగ హక్కులను అమలు చేయడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం సిద్ధపడటం లేదని అన్నారు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నదని కార్పొరేట్ బహుళజాతి కంపెనీల ఒత్తిడికి తల్లోగ్గి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం ప్రభుత్వ రంగ పెట్టుబడిలను ఉపసంహరించుకోవడం చేస్తుందని చెప్పారు ప్రభుత్వ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లను అమలు చేయడం లేదన్నారు విస్తారమైన ప్రైవేట్ రంగంలో అవుతున్నారని అన్న పట్టించుకోవడం లేదని తెలంగాణలో దళితులకు మూడు ఎకరాల భూమి పంచుతామని ప్రభుత్వం చేతులెత్తేసిందని అన్నారు పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్ధపడటం లేదని కులాంతర వివాహాలు చేసుకున్న వారిపై నడిరోడ్డు మీద పెతందారిలో నరికి చంపుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అంటరాని తనం కుల వివక్షను పాలకులే పెంచి పోషిస్తున్నారు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయడానికి సిద్ధపడటం లేదన్నారు జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు మంత్రి కోనేరు రంగారావు కమిటీ భూ సిఫార్సులను అమలు చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం సిద్ధపడలేదన్నారు దళితుల సమస్యలను ఎన్నికల ఏజెండాలలో చేర్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు ఈసంతకాల సేకరణ కార్యక్రమంలో కెవిపిఎస్ మరియు ప్రజాసంఘాల నాయకులు మోదుంపల్లి శ్రవణ్ కుమ్మరి నవీన్ అరికిల్ల రామలక్ష్మి తిరుపతి ఖాజా నరేష్ సదయ్య రీనా కమల్ లక్ష్మీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్‌కే దివ్యాంగుల మద్దతు...

- దివ్యాంగుల హక్కుల పోరాట ప్రతినిధి నాగినేని జగదీశ్వర్ రావు
- ఎన్నికల తర్వాత రాజకీయ రిజర్వేషన్ కోసం కార్యాచరణ
- దేశవ్యాప్త ఉద్యమానికి సన్నాహాలు




**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 27 అక్షరం న్యూస్:** దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల కోసం ప్రతి నెల 4000 రూపాయల పెన్షన్ ఇస్తూ ఆర్థిక చేయూతనందిస్తుందని అందుకే దివ్యాంగులు వారి తల్లిదండ్రులు సకలాంగులు కూడా కుల మతాలకు అతీతంగా ఈ సార్వత్రిక ఎన్నికలలో భారత రాష్ట్ర సమితికి మద్దతుగా నిలవాలని దివ్యాంగుల పోరాట ప్రతినిధి నాగినేని జగదీశ్వర్ రావు పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం తర్వాత అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తుందని ఆయన గుర్తు చేశారు. దివ్యాంగులకు పెన్షన్ సౌకర్యంతో పాటు అవసరమైన పరికరాలను ఉచితంగా అందించి వారి అభ్యున్నతికి తోడ్పాటుగా నిలుస్తుందని పేర్కొన్నారు.

జిల్లాలో 17 శాతం ఉన్న దివ్యాంగులు టిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలిచి ఇన్ని సౌకర్యాలు కల్పిస్తున్న పార్టీ రుణం తీర్చుకోవాలని కోరారు.

ఈ ఎన్నికల తర్వాత దివ్యాంగులకు స్థానిక సంస్థలు చట్టసభలలో రాజకీయ రిజర్వేషన్ల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించటానికి ప్రత్యేక కార్యచరణ ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఇందుకోసం దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన దివ్యాంగులు తమ హక్కుల సాధన కోసం పార్టీలకతీతంగా ఉద్యమంలో పాల్గొని పార్లమెంటులో చట్టం తీసుకురావడానికి అందరూ తమ వంతు పాత్ర పోషించాలని కోరారు.

# డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి

- బిఆర్ఎస్ కాంగ్రెస్ మజ్లిస్ పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయి
- పెద్దపల్లిలో అమిత్ షా రోడ్ షో ప్రచారం



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 27 అక్షరం న్యూస్:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రచారం నిర్వహించారు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో అమిత్ షాకు ఘనంగా పూల వర్షం కురిపిస్తూ వేలాది ప్రజలతో స్వాగతం పలికారు జైశ్రీరామ్ నినాదాలతో పెద్దపల్లి మార్మోగింది అనంతరం పెద్దపల్లి కమాన్ నుండి జెండా చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అమిత్ షా మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి గెలిచి అధికారంలోకి వచ్చాక అవినీతిపరుల ఆట కట్టిస్తుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు బిజెపికి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజల కోసం శ్రమిస్తుందని తెలిపారు తెలంగాణ ప్రజలు మాఫియా గుప్పెట్లో చిక్కుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు బిఆర్ఎస్ కాంగ్రెస్ మజ్లిస్ పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు ప్రజల సంతోషంగా ఉండాలంటే నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు తెలంగాణలో కుటుంబ పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు డబల్ ఇంజన్ సర్కార్ అయితేనే తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు అవినీతి కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలన్నారు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు చేపడతామన్నారు ప్రశ్నపత్రాల లీకేజీ నిందితులను జైలుకు పంపిస్తానని అన్నారు బిఆర్ఎస్ సర్కార్ స్టీరింగ్ ఎంఐఎం చేతిలో ఉందని అన్నారు మూడు పార్టీలు ఒకే తాటి పార్టీలని తెలంగాణ ప్రజలను దోచుకోవాలని చూస్తున్నాయన్నారు అమిత్ షా ప్రజలు అప్రమత్తంగా ఉండి బిజెపికి ఓటు వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రావుల రాజేందర్ గోట్టిముక్కుల సురేష్ రెడ్డి బెజ్జంకి దిలీప్ కుమార్ శివంగారి సతీష్ తంగెడ రాజేశ్వరరావు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్ రుణం తీర్చుకోవాలి

- రామగుండం శాసనసభ్యులు,టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 27/అక్షరం న్యూస్:** రాష్ట్రంలో గొప్ప పాలనను అందిస్తున్న కెసిఆర్ రుణం ను కారు గుర్తుకు ఓటు వేసి తీర్చుకోవాలని రామగుండం శాసనసభ్యులు, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ సూచించారు.సోమవారం 30వ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్లో ఏర్పాటుచేసిన ప్రజా అంకిత యాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో హాజరై మంగళ హారతులతో,కోలాటంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి ముఖ్యమంత్రి కేసీఆర్ భరోసాగా నిలుస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు.55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఏనాడు కూడా ప్రజల ముఖంలో సంతోషం లేదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కి కేవలం పదేండ్ల కాలంలోనే రాష్ట్రంలోనే అన్ని వర్గాలకు సంక్షేమం అభివృద్ధిలో సమన్యాయం జరిగిందని అన్నారు.రామగుండం నియోజకవర్గంను కోట్లాధి రూపాయలతో అభివృద్ధి చేశానని అన్నారు.మెడికల్ కళాశాల,సబ్ రిజిస్టర్, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి కార్యాలయాలను ఏర్పాటు చేసి రామగుండంలో ప్రజలకు శాశ్వతమైన సేవలను అందించాలని అన్నారు.అదేవిధంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వైద్య పరీక్షలు జరుగుతున్నాయని ప్రతి ఒక్కరు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆమోదం యోగ్య మైన మేనిఫెస్టో విడుదల చేశారని అన్నారు. మేనిఫెస్టో తో రానున్న కాలంలో బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని అన్నారు.నవంబర్ 30 తేదీన జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ కు మద్దతుగా నిలిచి,కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.అంతేకాకుండా రామగుండం నియోజకవర్గ ప్రజా సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని,సహాయ సహకారాలుఅందిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చందర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, నాయకులు నారాయణదాసు మారుతీ,తదితరులు పాల్గొన్నారు.





## "సిపిఐ అభ్యర్థి కూనంనేని కే ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (సింహం గుర్తు )పార్టీ మద్దతు"

- బీఫాంలు అమ్ముకుంటున్న తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సురేందర్రెడ్డి :రాంరాజ్
- పార్టీ బీఫాం తెచ్చుకున్న వ్యక్తి కొత్తగూడెంలో కనీసం ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పేరు కూడా చెప్పడం లేదు
- పార్టీ సభ్యత్వం లేని వ్యక్తులకు బీఫాం ఎలా కేటాయించారూ




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నవంబర్.27అక్షరం న్యూస్:** కొత్తగూడెంలో సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు కు ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సంపూర్ణ మద్దతునిస్తున్నట్లు ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు రాంరాజ్ తెలిపారు. కొత్తగూడెంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న ఫార్వర్డ్ బ్లాక్ వామపక్ష పార్టీలు పోటీ చేసే చోట పోటీ చేయకూడదని నిర్ణయించిందని ఇందుకు విరుద్ధంగా తెలంగాణ -రాష్ట్ర కార్యదర్శి సురేందర్రెడ్డి వ్యవహరిస్తున్నారని రాంరాజ్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పార్టీ నియమ నిబంధనలను ఉల్లంఘించారని పార్టీ సభ్యత్వం లేని వ్యక్తులకు బీఫాం ఎలా కేటాయించారని ఆయన ప్రశ్నించారు. నేతాజీ ఆశయాలతో పనిచేస్తున్న ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ బీ ఫాం ఒక వామపక్ష వ్యతిరేకికి కేటాయించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సురేందర్రెడ్డి పార్టీకి బలమున్న చోట అభ్యర్థులను పోటీకి పెట్టకుండా బీఫాంలు అమ్ముకుంటున్నాడని ఈ క్రమంలోనే కొత్తగూడెం బీఫాం సైతం అమ్ముకున్నాడని రాంరాజ్ ఆరోపించారు. ఇందుకు సంబంధించి కేంద్ర కమిటీ కార్యదర్శి దేవరాజ్కు లిఖిత పూర్వక ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఫార్వర్డ్ బ్లాక్ కార్యకర్తలు కూనంనేని విజయానికి కృషి చేస్తారని పార్టీ బీఫాం తెచ్చుకున్న వ్యక్తి కొత్తగూడెంలో కనీసం ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పేరు కూడా చెప్పడం లేదని ఇటువంటి వ్యక్తికి ఒక విప్లవ పార్టీ గుర్తును కేటాయించడం శోచనీయమన్నారు. దీనిపై కేంద్ర కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ పాల్గొన్నారు.

# సింగరేణి ప్రైవేట్ పరం కావడానికి కారణమే కాంగ్రెస్





- ఉద్యమకారులపై రాళ్లు విసిరినా చరిత్ర కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిది.
- కార్మికులకు కొండంతా అండ సిఎం కేసీఆర్.
- కార్మికన్నాలు కారు గుర్తు కు ఓటు వేసి ఆశీర్వాదించాలి
- రామగుండం ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 27/అక్షరం న్యూస్:** సింగరేణి ప్రైవేట్ పరం కావడానికి కారణమే కాంగ్రెస్ పార్టీ యు.పి.ఏ హాయంలో బొగ్గు కుంబకోణాలు జరిగిన నేపథ్యంలో బీ.జే.పీ పార్టీ బొగ్గు బ్లాకులను టెండర్ ప్రకియా ద్వారానే కెటాయుంచాలనీ పార్లమెంటు లో బిల్లు ప్రవేశపెట్టి ప్రతిపాదిన చేయాడానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని రామగుండం ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం 11 ఏ గని ఆవరణలో ఎమ్మెల్యే కార్మికులను కలుసుకుని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 55 ఎళ్లు దుర్మార్గమైనా పాలన చేసిన కాంగ్రెస్ పార్టీ ని భూస్థాపితం చేయాలన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో అలుపెరగని పోరాటం సాగించామని చెప్పారు.కాంగ్రెస్ అభ్యర్థి ఉద్యమ సమయంలో వై.ఎస్ జగన్ పక్షాన చేరి మానుకోటలో ఉద్యమం చేస్తున్న ఉద్యమకారులపై రాళ్లు రువ్వరాన్నారు.గత సంవత్సరాల కాలంలో రామగుండం నియోజకవర్గం లో సిఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో అభివృద్ధి చేసి చూపించామన్నారు. రెండు సంవత్సరాల కాలం కరోనాతో కష్టాలు పడ్డామని కారోనా కాలంలో నా ప్రాంత ప్రజలకు కడుపులో పెట్టుకుని కాపాడుకున్నామన్నారు. రామగుండం నియోజకవర్గాని అభివృద్ధి కి చిరునామాగా మార్చమాని ఇక్కడ మెడికల్ కళాశాల ఇండస్ట్రీయల్ పార్క్ ఐటి పార్కు సబ్ రిజిస్టర్ కార్యాలయం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు మాంజూరు చేయుంచి ఈ ప్రాంత భవిష్యత్తు పెంచామన్నారు. కార్మికులు సిఎం కేసీఆర్ కొండంతా అండగా నిలుస్తున్నారని,కార్మికుల వారసులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదన్నారు. సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామిలను టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు కవితక్క నేతృత్వంలో సిఎం కేసీఆర్ నేరవెర్చారన్నారు. సింగరేణి బిడ్డకు అండగా నిలువాలని కారు గుర్తు కు ఓటు వేసీ ఆశీర్వాదం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి.బి.జి.కె.ఎస్ అధ్యక్షుడు బి.వెంకట్రావు,వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, నాయకులు నూనే కోరముయ్య,జహిద్ పాషా,దేవ వెంకటేష్,గోపు అయులయ్య యాదవ్,కనకం శ్యాంసన్ మండ రమేష్,పుట్ట రమేష్,అల్లం అయులయ్య తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన మాజీ వార్డు సభ్యులు





**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) నవంబరు 27, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ పట్టణ సీనియర్,బి.అర్.ఏస్.పార్టీ నాయకులు, మాజీ వార్డు సభ్యులు శ్రీ దేశెట్టి మహేందర్,బి.అర్.ఏస్ పార్టీకు రాజీనామా చేసి పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ చింతకుంట విజయ రమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి విజయ రమణా రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కుమార్ కిషోర్, అన్నయ్య గౌడ్, ముత్యాల రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీ - 3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 27 అక్షరం న్యూస్:** ఐఎన్టీయూసీ అర్జీ - 3 ఉపాధ్యక్షులు సి. కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో దుద్దిల్ల శ్రీధర్ బాబు ని అఖండ మెజారిటీతో విజయం సాధించే విధంగా ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ జెండా ఊపి ర్యాలిని ప్రారంభించారు. శ్రీపాద భవనం నుండి ఎస్ టి 2, జోన్ -1, జోన్ - 2, టీ 2, శ్రీలంక క్వటర్స్ నుండి ఎన్ సి, ఎన్ బి, సి 2 క్వటర్స్ వరకు బైకు ర్యాలీ నిర్వహించడం జరిగింది, ఈ ర్యాలీలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, ధర్మపురి ప్రెసిడెంట్, అక్బర్ అలీ, దాసు, అర్జీ -1 ఉపాధ్యక్షులు కచ్చకాయల సదానందం, బ్రాంచ్ కమిటీ నాయకులు, పిట్ కార్యదర్శులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోమట్లగూడెంలో బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

- బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, నాయకులు
- సాధారణంగా ఆహ్వానించారు దుర్గం వెంకటేశ్వర్లు వేణు రవి నారాయణ



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ నవంబర్ 27(అక్షరం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా గంగారం మండల పరిధిలోని కోమట్లగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ దుర్గం వెంకటేశ్వర్లు వేణు రవి నారాయణ సమక్షంలో ఉమ్మడిమండలాల సహకఆరసంఘ డైరెక్టర్ దుర్గం సమ్మయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన గోగ్గెల సూరయ్య ముడిగె సంజీవ పూనెం శ్రీ కాంత్ జోగ శావణ్ రవి ముడిగె సందీప్ వీరగాని పవన్ బృందంతో కాంగ్రెస్, నాయకులు బిఆర్ఎస్ లో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ కండువాలు కప్పి దుర్గం వెంకటేశ్వర్లు వేణు రవి నారాయణ సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోగ్గెల సుగుణ లక్ష్మయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి దుర్గం సాంబయ్య నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామాలు ఎంతో అభివృద్ధి

-ఎవరికైనా సహాయమే చేశా కానీ మోసం చేయలేదు
-మీ భవిష్యత్ తీర్చిదిద్దే బాధ్యత నాదే
-ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తా
-యువకులంతా కథానాయకులుగా నిలువాలే
-ప్రజాసామ్య పరిరక్షణలో బాగస్వాములు కావాలే
-బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 26 అక్షరం న్యూస్:** నా చిన్నతనం నుండి ఎవరికైనా సహాయమే చేశాను గాని మోసం చేయలేదని మళ్లీ ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి ఆదరిస్తే మీ బిడ్డల భవిష్యత్ బాధ్యత తానే తీసుకుంటానని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ భరోసా ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగిరి మండలం నాగేపల్లి, రత్నాపూర్, పన్నూర్ గ్రామంలో కార్నర్ మీటింగ్లో ఆయన మాట్లాడుతూ ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ ల ఆధ్వర్యంలో మీ గ్రామాలు బిఆర్ స్ ప్రభుత్వం లో ఎంతో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని దానికి నిదర్శనం నాగ పెల్లి గ్రామాన్ని అన్నారు... కాంగ్రెస్ పార్టీలోకి ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ నక్సలైట్లను, రౌడీలను, స్మగ్లర్లను చేర్పించుకుని మంథనిప్రాంతాన్ని రాయలసీమ సంస్కృతిని తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మాజీలు, రౌడీలు తుపాకులతో రోడ్ల మీద తిరిగే పరిస్థితులు వస్తాయని, మీ కళ్ల ముందే ఈ స్థాయికి ఎదిగిన తాను వాళ్ల రాజకీయ ఎదుగుదలకు అడ్డుగా ఉన్నానని రాజకీయంగా అంతం చేయాలని కుట్రలు చేస్తున్నారని అన్నారు. మాజీలు తుపాకులతో తిరిగితే స్మగ్లర్లు కలప దందా చేసుకోవచ్చని అనేక విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన వివరించారు. పదేండ్ల క్రితం వరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అధికారంలో ఉందని, ఆనాడు ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేశారని తెలిపారు. పదేండ్ల క్రితం వరకు మారుమూల ప్రాంతాలను పట్టించుకోకుండా మన కష్టాలు, ఆకలి గురించి ఆలోచించకుండా మళ్లీ ఓట్ల కోసం వస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ మేనీఫెస్టో చైర్మన్‌గా ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి బీసీల సంక్షేమం కోసం మేనీఫేస్టోలో ఏ పథకం పెట్టకపోవడం బీసీల పట్ల ఆయనకు ఎంత చిత్తశుద్ధి ఉందో ఆలోచించాలన్నారు. ఓట్ల కోసం తాను ఏనాడు ఆలోచన చేయలేదని, ఈ ప్రాంతం అభివృద్ధి పథంలోకి ఎలా తీసుకుపోవాలని చూశానని తెలిపారు. మళ్లీ ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి ఆదరిస్తే మీ బిడ్డల భవిష్యత్ బాధ్యత తానే తీసుకుంటానని, ఇప్పటికే తన తల్లి పేరున ట్రస్టు ద్వారా అనేక సేవలు అందించానని, మళ్లీ సేవలను గొప్పగా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ అబద్దాలను నమ్మి ఐదేండ్లు తనను దూరం చేసుకున్నారని, మీ ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి ఐదేండ్లలో ఏం చేశాడని ఆలోచన చేయాలన్నారు. ఏమీ చేయకుండా ఏం చేస్తరో చెప్పకుండా మీ అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఓట్లు దండుకునే ఆలోచనచేస్తున్నారని ఆయన వివరించారు. ఐదేండ్లు రూపాయి సాయం చేయకుండా ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం ఇంటింటికి గడియారాలు ఇస్తున్నారని, ఎన్నికలు అయ్యాక మళ్లీ ఐదేండ్ల దాకా కన్పించరని ఆయన అన్నారు. ఎమ్మెల్యేగా నాలుగేండ్లలో తాను చేసిన అభివృద్ధి, సేవలు మీ కళ్ల ముందే ఉన్నాయని, తాను మీ కళ్ల ముందే ఉంటున్నానన్నారు. కళ్ల ముందు ఉండే నాయకుడు కావాలా ఐదేండ్లకోసారి ఓట్ల కోసం వచ్చే నాయకుడు కావాలో ప్రజలు నిర్ణయం తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎంగా కేసీఆర్ అధికారంలోకి రాగానే గత సంక్షేమ పథకాలతో పాటు మేనీఫెస్టోలో పొందుపర్చిన పథకాలు అమలు చేస్తామన్నారు. రైతుబీమా తరహాలో కేసీఆర్ బీమా అందిస్తామని, రైతుబంధు పెట్టుబడి సాయం, ఆసరా పింఛన్‌ల పెంపు, సౌబాగ్యలక్ష్మిపేరిట ప్రతి గృహిణీ ఇంటి అవసరాలకు మూడు వేలు, నాలుగు వందలకే గ్యాస్ సిలిండర్ ఇలాంటి గొప్ప పథకాలు అమలు అవుతాయన్నారు. అలాగే ఈ పథకాలతో పాటు తాను సొంతంగా కొన్ని సేవలు చేస్తామన్నారు. ప్రతిపేదింటి ఆడబిడ్డ పెండ్లి, పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం హైదరాబాద్‌లో రెండు హస్టల్‌లుఏర్పాటుచేస్తానని చెప్పారు. అలాగే గృహలక్ష్మిపథకం ద్వారా ప్రతిపేదకుటుంబానికి ఇల్లు మంజూరీ చేయించి ఆ ఇంటి నిర్మాణంతో తన సాయం ఉంటుందని చెప్పారు. ఓటు వేసే ముందు గొప్పగా ఆలోచన చేయాలని మీ బిడ్డగా ఆదరించి ఆశీర్వదిస్తే ఐదేండ్లు గొప్పగా పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించడంలో కీలకపాత్ర పోషించాల్సిన బాధ్యత యువకులపై ఉందన్నారు. ఈనాడు బీఆర్ఎస్ పార్టీకి, తనకు మద్దతుగా నిలిచి తన గెలుపుకు సంపూర్ణ సహాకారం అందించేందుకు రావడం అబినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఒకవైపు సేవలు,మరోవైపు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు.





# క్లస్టర్ కన్వీనర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు



**రామగిరి పెద్దపెల్లి జిల్లా నవంబర్ 26 అక్షరం న్యూస్:** రామగిరి మండలం బేగంపేట గ్రామ క్లస్టర్ కన్వీనర్ సందేల కుమార్ ఆధ్వర్యంలో సోమవారం సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది. వారిని ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరికైనా బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు సభ్యులు రేగళ్ల రాజేశం ,తాళ్లపెల్లి కుమార్ గౌడ్ , కొలిపాక కమల్ , సింగరవేణి రవి ,గంట శ్రీనివాస్ ,సిలివెరీ మహేందర్ ,రేగళ్ల భరత్ ,అనవేణి నరేందర్ ,గాదాసి రాకేష్ , బోయిని కోటి ,గంధం రాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కల్వల శంకర్, రామగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శివ, టౌన్ ఉపాధ్యక్షులు శ్రీరాముల కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు మాదాసి శ్రవణ్ పాల్గొన్నారు.

# 5 ఏళ్ల పాలనలో అభివృద్ధికి చిరునామాగా రామగుండం

- మళ్లీ అవకాశం ఇస్తే రామగుండం సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తా.
- కేసీఆర్ కేటీఆర్ ఆశీస్సులతో మెడికల్ కళాశాల తెచ్చా ఇండస్ట్రీయల్ ఐటీ పార్క్ శంకుస్థాపన..
- ఎమ్మెల్యే గా మరో అవకాశం ఇవ్వండి.
- రాష్ట్రంలో రామగుండంని నెంబరు వన్ గా నిలబెడుతా.
- రామగుండం నియోజకవర్గం మ్యానిఫెస్టో ప్రకటన
- రామగుండం ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 27/అక్షరం న్యూస్:** రామగుండం నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన ఎమ్మెల్యే పదవిని సంపూర్ణంగా ప్రజల సేవ కోసం పనిచేశానని, 5 ఎళ్ల పాలనలో రామగుండాన్ని అభివృద్ధి కి చిరునామాగా మార్చామని రామగుండం ఎమ్మెల్యే, బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం గోదావరిఖని బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఎమ్మెల్యే గారు మాట్లాడారు.రామగుండం నియోజకవర్గంమేనిఫెస్టోను ఎమ్మెల్యే విడుదల చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో 5 ఎళ్ల కాలంలో ప్రజలకు సేవ చేసామన్నారు.దశాబ్దాల కళ అయినా మెడికల్ కళాశాల ఎర్పాటు చేయించా సబ్ రిపోర్టర్ కార్యాలయం సీనియర్ సివిల్ కోర్టు జడ్జి మాంజూరు చేయుంచామన్నారు.

రామగుండం ఐటీ ,ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానన్నారు.సింగరేణి,ఎన్టీపీసీ సహకారంతో చిన్న,మధ్య తరహా అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేస్తానని, యువతకు ఉద్యోగ,ఉపాధి కల్పనకై 6 నెలలకు ఒకసారి విజయమ్మ ఫౌండేషన్ ద్వారా జాబ్ మేళా నిర్వహిస్తానని తెలిపారు.అలాగే మహిళలు ఆర్థిక సాధికారత కోసం వరంగల్ టెక్స్ టైల్స్ కు అనుబంధంగా రెడీమేడ్ దుస్తుల తయారీ కేంద్రం ఏర్పాటు,కుటీర పరిశ్రమల ఏర్పాటు చేసిఉత్పత్తులను ప్రభుత్వరంగ కార్యాలయాల్లో వినియోగించేలా చేసి అమ్మకాలు నిర్వహిండడం,రామగుండం బి పవర్ హౌస్ ఆధునీకరణ చేసి రెండు 500 మెగావాట్ల పవర్ ప్లాంట్ లను ఏర్పాటు చేస్తానని,ఆర్డీవో కార్యాలయ ఏర్పాటు,గోదావరినది వెంట కరకట్ట నిర్మాణం, మురుగునీరు గోదావరిలో కలువకుండా ఎస్ టి పి ల నిర్మాణం,గోదావరిపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణం,గోదావరి తీరం వెంట ఆక్వా పరిశ్రమల ఏర్పాటు,సమ్మక్క గద్దెల వద్ద మినీ ట్యాంక్ బ్యాండ్ ఏర్పాటు చేసి, కేబుల్ బ్రిడ్జి నిర్మించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని కోరుకంటి చందర్ తెలిపారు.ఇంకా హరిత హెూటల్ నిర్మాణం,బి పవర్ హౌస్ గడ్డ నుండి గంగానగర్ వరకు అండర్ పాస్ లు ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం, బై పాస్ ఔటర్ రింగ్ రోడ్డు,లారీ యజమానుల ఉపాధికి భంగం కలుగకుండా రోడ్డు మార్గం ద్వారా బొగ్గు రవాణాకు కృషి,రామునిగుండాలపై వేంకటేశ్వరస్వామి దేవాలయం నిర్మించి పర్యాటక కేంద్రంగా చేయడం, జనగామ త్రిలింగ రాజరాజేశ్వరస్వామి దేవాలయానికి 10 కోట్లు కేటాయించి ఆధునికరణ చేయడం, అంతర్గం, పాలకుర్తి మండలాల్లో జూనియర్ కాలేజీ,డిగ్రీ కళాశాలల ఏర్పాటు,2 ఏ, ఫైవ్ ఇంక్లైన్ మోరీల వెడల్పు చేసి పునర్నిర్మాణం చేపట్టడం ,100 పడకల ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు,పాత్రికేయులకు ఇండ్ల స్థలాల కేటాయింపు తదితర పనులతో పాటు ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులను తీసుకొని పనులన్నీ పూర్తి చేస్తానని మేనిఫోస్టో లో పొందుపర్చడం జరిగిందని కోరుకంటి చందర్ వెల్లడించారు.

ఈ విలేఖరుల సమావేశంలో బీ.ఆర్.ఎస్ పార్టీ రామగుండం ఎన్నికల ఇంచార్జి నారదాసు లక్ష్మణరావు,నాయకులు కౌశిక హరి,గోపు అయులయ్య యాదవ్,నడిపెల్లి మురళీధర్ రావు, జాహిద్ పాషా, పిటి స్వామి,గుంపుల ఓదెలు యాదవ్ చల్లగురుల మొగిలి,చిప్ప రాజేశం,నాగభూషణం, అనుముల కళావతి,స్వాతి,నాగమణి హమీద్ తదితరులు పాల్గొన్నారు.



## రామగుండం ఆడపడుచులు ఆరోగ్యం కోసమే మెడికల్ కళాశాల

- రామగుండం శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 27అక్షరం న్యూస్:** గత ఎన్నికల్లో నాపై నమ్మకం ఉంచి గెలిపించిన నా రామగుండం ఆడపడుచుల రుణం తీర్చుకోవడం కోసమే మెడికల్ కళాశాల ఏర్పాటు అయ్యేలా కృషి చేశానని రామగుండం శాసనసభ్యులు, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు.సోమవారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 42 డివిజన్ మేకల మండవలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు.గత ఎన్నికల్లో కెసిఆర్ గొప్ప పాలనకు ఆకర్షితులై మద్దతుగా నిలిచిన విధంగానే రాబోయే ఎన్నికల్లో సైతం మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. రాజన్నళ్లు మనసు కలవారని,మాట ఇస్తే తప్పేవారు కాదని అన్నారు.ఉన్నతంగా ఆలోచిస్తూ ముందుకు సాగేవారని అన్నారు.అలాంటి రాజన్నలకు ఏ కష్టం వచ్చినా ఏ ఇబ్బంది వచ్చినా ప్రభుత్వపరంగా కానీ వ్యక్తిగతంగా కానీ సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు.రాజన్నల సంఘం అభివృద్ధికి ఎల్లప్పుడు వెన్నుదన్నుగా నిలుస్తానని అన్నారు.2018లో నన్ను గెలిపించిన నా ఆడబిడ్డల ఆరోగ్యం కోసమే



కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.కేసీఆర్ ఆరోగ్య మహిళ అనే పథకంతో ప్రతి మంగళవారం ఒంట్లో చిన్న కలత ఉన్న ప్రతి మహిళ పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు.మీ ఆరోగ్యమే మీ ఇంటిల్లిపాది ఆరోగ్యమని ఆయన అన్నారు. రామగుండం నియోజకవర్గంలో రూ.500 కోట్లతో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉచితంగా కార్పోరేట్ వైద్యం అందుతుందని అన్నారు.ప్రైవేట్ ఆస్పత్రికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ప్రతి ఒక్కరు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అంతేకాకుండా మన రాజన్నల సుమారుగా 60 వేల రూపాయలతో స్వచ్ఛమైన మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశానని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న సంక్షేమపథకాలతో కుటుంబం సంతోషంతో వర్ధిల్లుతుందని అన్నారు. సీఎం కేసీఆర్ ఇటీవల విడుదల చేసిన టిఆర్ఎస్ మేనిఫెస్టో తో భవిష్యత్తులో తెలంగాణ బంగారు తెలంగాణ రూపు దాల్చుతుందని అన్నారు. రూ.400లకే గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం, కేసీఆర్ బీమా ఇంటింటికి ధీమా,సౌభాగ్య లక్ష్మి పేరిట ప్రతి మహిళకు రూ.3వేలతో పాటు మరిన్ని పథకాలను అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు.నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో టిఆర్ఎస్ కు మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రామగుండం ఎన్నికల ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు,నగర మేయర్ బంగి అనిల్ కుమార్,కార్పొరేటర్ బాలరాజ్ కుమార్,నాయకులు కౌశిక హరి,గోపు ఐలయ్య యాదవ్,గౌర్రెల మేకల పెంపకం దారుల సహకార సంఘం బాధ్యులు జక్కుల తిరుపతి,మేరుగు గట్టయ్య,మెరుగు రాజమల్లు,కడల జంపయ్య,జక్కుల తిరుపతి,మెరుగు శ్రీనివాస్,గాదె జంపయ్య,జక్కుల అమ్మఓదేలు,మొగిలిఆశాలు, అబ్బాస్,తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్‌ను కలిసిన నల్లా మనోహర్‌రెడ్డి



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), నవంబరు 27, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ పట్టణానికి రోడ్ షో ప్రచారానికి వచ్చిన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ను బి.అర్.ఏస్.రాష్ట్ర నాయకులు నల్లా మనోహర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం తో స్వాగతం పలికారు.

## భావితరాలకు యువతనే ప్రాముఖ్యత

**-అయిన మున్సిపల్ వైస్ చైర్మన్ మాల నరసింహులు**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్27/అక్షరం న్యూస్:** మండల పరిధిలో జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలో సోమవారం 9వ వార్డు లో బిఅర్ఎస్ కార్యకర్తలతో సమావేశం పాల్గొని బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన పథకాలను ముఖ్యంగా యువకులు విస్తృతంగా ప్రచారం చేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయుడు ను అత్యంత మెజార్టీతో గెలిపించాలని ముఖ్యపాత్ర మీరు పోషించాలని మీపాత్ర ఉండాలి యువకులకు అయిన అయిజ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాల నరసింహులు పేర్కొన్నారు. అనంతరం వైస్ చైర్మన్ మాల నర్సింహులు మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్, మిషన్ భగీరథ, 24 గంటల కరెంటు మొదలగు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తి స్థాయి లో అందుతున్నావని కనుక ప్రతి ఒక్కరు యువత మన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి బలపరిచిన అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు గెలిపిస్తే అలంపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చని వైస్ చైర్మన్ మాల నరసింహులు అన్నారు, అలాగే గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు ఇలాంటి సంక్షేమ పథకాలు అందలేదని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని కనుక ప్రతి ఒక్కరు భవిష్యత్ తరాన్ని దృష్టిలో ఉంచుకొని బిఅర్ఎస్ పార్టీ పథకాలను ప్రజలకు వివరిస్తూ బిఅర్ఎస్ పార్టీ కి ఓటు వేసి గెలిపిద్దాం అని యువకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నేస వెంకటేష్,చింతలయ్య,ఎం మల్లేష్, గడిగే కృష్ణ,గడిగే మల్లేష్,రఘు,సి నరేష్,బీఆర్ఎస్ పార్టీ యువనాకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కెసిఆర్ తెలంగాణకు శ్రీరామ రక్ష

**-బీఆర్ఎస్ ప్రభుత్వమే మన పట్టణానికి అభివృద్ధికి నాంది**
**-బీఆర్ఎస్ యువనాకులు రాజేష్ ముదిరాజ్**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్27/అక్షరం న్యూస్:** మండల పరిధిలో సీఎం కెసిఆర్ తెలంగాణకు శ్రీరామ రక్ష బీఆర్ఎస్ ప్రభుత్వమే మన పట్టణానికి అభివృద్ధికి నాంది బీఆర్ఎస్ యువనాకులు రాజేష్ ముదిరాజ్. సీఎం కెసిఆర్ తెలంగాణకు శ్రీరామ రక్ష బీఆర్ఎస్ ప్రభుత్వమే మన పట్టణానికి అభివృద్ధికి నాంది. బీఆర్ఎస్ యువనాకులు రాజేష్ ముదిరాజ్ అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ నందు వార్డు నందు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఆదేశానుసారం బీఆర్ఎస్ యువనాకులు రాజేష్ ముదిరాజ్ ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం అలంపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు గెలుపునకు కారు గుర్తుకు ఓటేసి వేయించి అభివృద్ధికి సంక్షేమ పథకాలకు పట్టం కట్టాలని గడపగడపకు బీఆర్ఎస్ యువనాకులు రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రచార నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శివ,సోను,చందు, పారుశరామ, వార్డు ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావుకు కాంగ్రెస్ నేత మద్దతు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ నవంబర్.27/అక్షరం న్యూస్ :** కాంగ్రెస్, ఇతర మిత్రపక్షాలు బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి ప్రశాంతత, ఆస్తుల రక్షణ కొరకు సాంబశివరావు గెలుపు అవసరమని కోరారు. సోమవారం కొత్తగూడెంలోని పోట్ల క్యాంపు కార్యాలయంలో సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కె. నారాయణ, కొత్తగూడెం అభ్యర్థి కూనంనేని సాంబశిరావు సిపిఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు తదితరులతో పోట్ల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూనంనేని విజయం కోసం ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. ప్రస్తుత శాసన సభ్యుడు వనమా వెంకటేశ్వరరావు కుటుంబ ఆరాచకాలను చూసి నియోజకవర్గ ప్రజలు మరో సారి ఆ కుటుంబానికి అవకాశం ఇవ్వకూడదని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, అవినీతి కారణంగా తెలంగాణాలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కారు గుర్తుకు ఓటేస్తే బిజేపికి వేసినట్లే అని ఆయన తెలిపారు. ఏపార్టీ తరుపున పోటీ చేస్తున్నారో చెప్పుకోలేని స్థితిలో సింహం గుర్తు అభ్యర్థి ఉన్నాడని, సింహం ఎన్నికల గుర్తు ఏ పార్టీదో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు తెలుసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోనికి రావాలంటే కొత్తగూడెంలో సిపిఐ అభ్యర్థి కూనంనేనిని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోనికి వస్తే ప్రతీ మహిళా ఖాతాలో నెలకు రూ.2600/ జమ చేస్తారని, రూ.2 లక్షల రుణ మాఫీ అవుతుందని, రైతుబంధు ప్రతీ ఎకరాకు రూ.15000/ వస్తాయని, ప్రజలు కాంగ్రెస్ బలపరి చిన కూనంనేనికి ఓటు వేయాలన్నారు.

# ఎన్నో కుటుంబాలలో ఆనందం నింపిన సిరుల తల్లి సింగరేణి

**- కార్మిక వాడల్లో కూనంనేని విస్తృత ప్రచారం**
**- సింగరేణి కాపాడుకుందాం భవిష్యత్తు తరాలకు బాటలు వేద్దాం బీకూనంనేని**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ నవంబర్.27/ అక్షరం న్యూస్:** కొత్తగూడెం ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నాడు కొత్తగూడెంలోని రుద్రంపూర్ రామవరం లలో కూనంనేని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సింగరేణి కార్మికుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ కార్మికుల పాలిటి కల్ప దేనివని అన్నారు. సింగరేణిలో నిధులను నేటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాష్ట్రంలోని కొన్ని నియోజకవర్గాలకు ఉపయోగిస్తూ సమస్త ఉన్న జిల్లాలలో అభివృద్ధికి పడక వేసి నిధులను దారి మళ్లిస్తున్నారని అన్నారు. కార్మికులు తెలంగాణ ఉద్యమంలో సకల జనుల సమ్మెలో ప్రపంచం అద్భుర పోయే విధంగా పోరాటాలు నినాదాలు చేసి తెలంగాణ సాధించిన విషయం విధితమే. కానీ ఈ ముఖ్యమంత్రి ఇంతటి ఘనత సాధించిన సింగరేణి కార్మికులను పట్టించుకోకుండా వారి కుటుంబాలను రోడ్డున పడ్డ ప్రభుత్వానికి పట్టకుండా వ్యవహరించిన తీరు కార్మిక లోకానికి తీరని లోటు అన్నారు. కార్మికులకు రావలసిన లబ్ధి పూర్తిస్థాయిలో ఇవ్వకుండా ప్రతి ఆర్థిక సంవత్సరానికోసారి చర్చలు అంటూ జరిపి అటు నాయకులను ఇటు కార్మికులను అనేక రకాల ఇబ్బందులకు గురిచేస్తున్న సంఘటనలు ఉన్నాయి. నాడు సింగరేణి సంస్థ ఎంతోమంది కుటుంబాలలో ఆనందం నింపిన సిరుల తల్లి అన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టినట్టే చేపట్టి అందులో ఎన్నో రకాల లసుకులను దాచి ఉంచి కార్మికుల పిల్లలకు పూర్తిస్థాయిలో ఉద్యోగాలు ఇవ్వలేక టిఆర్ఎస్ పార్టీ కార్మికులకు అన్యాయం చేసిందని అన్నారు. నేడు సింగరేణి సంస్థలు ఆధిపత్యం వహిస్తున్న టీబీజీకేస్ యూనియన్ సంస్థలోని అధికారులకు ప్రభుత్వ పెద్దలకు వంటకాగుతుండటం శోచనీయమన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రభుత్వంలో కార్మికులకు ఎన్నో రకాల ప్రయోజ ప్రయోజన పథకాలను తీసుకువస్తామన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు ఈ రాష్ట్ర ప్రజలకు వారి బంగారు భవిష్యత్తుకు బాటలని ఆయన కొనియాడారు. మన ప్రాంతంలో నేటి వరకు కొంతమంది ఎమ్మెల్యేలుగా పదవులు అనుభవించారు గాని సింగరేణి కార్మికుల సమస్యలు తీర్చడంలో విఫలమయ్యారని ఆయన అన్నారు. ఈనెల 30న జరగబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ సిపిఎం టీజేఎస్ ప్రజాపంతా టిడిపి సిపిఐ ఎంఎల్ పార్టీలు బలపరిచిన సిపిఐ అభ్యర్థి కోనమనేని సాంబశివరావు కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, సిపిఐ నాయకులు, కార్మికులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో తులసిమాత పూజ...



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్27/అక్షరం న్యూస్:** మండల పరిధిలో భక్తిశ్రద్ధలతో తులసిమాత పూజ. అనంతరం అయిజ కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని భక్తులు తులసిమాతకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా కార్తీక మాసం ద్వాదశి నుంచి పౌర్ణమి వరకు మహిళలు ప్రతి ఇంటి ముంగిట్లో తులసి బృందావనాన్ని అందంగా అలంకరించి సంధ్యావేలల్లో తులసిమాతకు ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీ. తులసి మొక్క ఎక్కడైతే ఉంటుందో అక్కడ దేవతలు కొలువై ఉంటారని పురాణాలు చెబుతాయని భక్తులు విశ్వసిస్తుంటారని పండితులు పేర్కొంటున్నారు. తులసి కోటకు ప్రదక్షిణం చేస్తే భూ ప్రదక్షిణం చేసినంత పుణ్యమని బ్రాహ్మణ పురోహితులు పేర్కొంటున్నారు. సోమవారం పౌర్ణమి సందర్భంగా పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాలలో తులసిమాతకు భక్తులు విశేష పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే గౌరీ వ్రతాలు, నోములు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

# గులుగుడు గులుగుడే గుద్దుడు గుద్దుడే కారు గుర్తుకు..

- ఇదే అయిజ పట్టణ ప్రజల మహిళల రైతన్నల యువకుల నినాదం
- బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు ఎన్ఐ మేరమ్మ



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్27/అక్షరం న్యూస్:** మండల పరిధిలో గులుగుడు గులుగుడే గుద్దుడు గుద్దుడే కారు గుర్తుకు ఇదే అయిజ పట్టణ ప్రజల మహిళల రైతన్నల యువకుల నినాదం. అనంతరం సోమవారం అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు ఎన్ఐ మేరమ్మ ఆధ్వర్యంలో కదిలిన మహిళామణులు, యువకులు కార్యకర్తలు మమ్మల్ని కడుపులో పెట్టి చూస్కున్న మా అన్న కేసీఆర్ కే మా ఓటు పశువుల దవాఖానా,బోయ పేట, మడ్డిగుంత కాలనీ, చాకలి పేటలో నేడు ప్రతీ ఇంటి మహిళతో బీఆరెస్ పార్టీ కొత్త మేనిఫెస్టో అభివృధి సంక్షేమ పథకాలను గురించి వివరిస్తూ సాగిన ప్రచారం జోరుగా సాగింది. అలంపూర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉన్న విజయుడు కే తమ ఓటని ఘంటాపథంగా చెబుతున్న పట్టణ వాసులు. అయిజ పట్టణ అభివృద్ధికి ఖచ్చితమైన హామీ ఇస్తూ అన్ని సామాజిక వర్గాల ప్రజలను కలుపుకొని వెళ్తురు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి కే మా సంపూర్ణ మద్దతు హ్యాట్రిక్ ఫిక్స్ ఆలంపూర్ లో సిక్స్ అని వారు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయుడు అత్యంత మెజార్టీతో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాను వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల గురించి చెబుతూ జోరుగా ప్రచారం చేస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు ఎన్ఐ మేరమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు,ప్రజలు,యువకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎఫ్‌బి నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్‌కుమార్‌కు పూర్తి మద్దతు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్27 /అక్షరం న్యూస్:** మండల పరిధిలోతెలంగాణల టీజేఏసి నాయకులు గద్వాల్ ఏఐఎఫ్ బి ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ కు పూర్తి మద్దతు. తెలంగాణ ఉద్యమంలో గొంగళ్ల రంజిత్ కుమార్ నిబద్ధత నిక్కచ్చిగా పోరాడేతత్వం నిజాయితీగా మెలిగే వ్యక్తిత్వం మేము గద్వాలకు రప్పించేటట్లు చేసింది.ఇలాంటి వ్యక్తులు చట్ట సభలలో ఉంటే రేపు మెరుగైన సమాజం ఏర్పాడుతుందనే ఆశాభావం తోనే ఇక్కడికి రావడం జరిగింది. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగల రంజిత్ కుమార్ తెలంగాణ అన్ని యూనివర్శిటీల విద్యార్థి, నిరుద్యోగుల జె.ఎ.సి నాయకుల పూర్తి మద్దతు ప్రకటన సోమవారం ఉదయం స్థానిక గద్వాల టి.ఎన్.జి.ఓ భవన్ లో తెలంగాణ రాష్ట్రం లోని వివిధ యూనివర్శిటీల విద్యార్థి నిరుద్యోగుల జెఎసి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రములోని ఏ నియోజకవర్గంలో చూసిన ప్రజలు స్వేచ్ఛాగా ఓటేసే పరిస్థితి కనపించడం లేదు.ప్రజలకు ఎన్నెన్నో తాయిలాలు మద్యం డబ్బును పంచుతూ నోట్ల కట్టల రాజకీయం నడుస్తుంది. మేము గద్వాల ప్రాంతంలో గత ఇరవై రోజులుగా అనేక గ్రామాలు తిరుగుతూ వివిధ రకాల ప్రజలను కలవడం జరిగింది. రాష్ట్రంలో ఎక్కడలేని భిన్నమైన రాజకీయ స్థితిగతులు ఇక్కడ కనిపించాయి. తెలంగాణ ఉద్యమంలో మాతో పాటు క్రియాశీలకంగా పనిచేసి ఎన్నో ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్న గొంగళ్ల రంజిత్ కుమార్ వెంట జనం స్వచ్ఛందంగా రావడం ఒకరకమైన గొప్ప మార్పుకు నాంది. గద్వాల ప్రాంతం నుండి మార్పు మొదలైంది తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిన బి.ఆర్.ఎస్,బి.జెపి, కాంగ్రెస్ పార్టీల పతనం మొదలైంది.పార్టీల మోసాన్ని ప్రజలు పసిగట్టారు. ప్రాంతేతరుడు మోసం చేస్తే ప్రాంతం దాటించి పాతిపెట్టాలి ప్రాంతం వాడు మోసం చేస్తే ప్రాంతంలోనే పాతరేయాలి అనే మాట ఇక్కడ సరిగ్గా అతకుతది. బహుజనుల ముసుగులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరిత ఇక్కడ ఏ వాదం కోసం ఏ ఆధిపత్యం కోసం ఏ దోపిడిదారులకు వ్యతిరేకంగా పోరాటం నడుస్తుందో వాళ్లకు ఒత్తాసు పలకడం ఖచ్చితంగా బహుజన ద్రోహమే. డి.కె.అరుణ పోటీ నుంచి వెను తిరగడానికి ప్రధానమైన కారణం గొంగల్లా రంజిత్ కుమార్ అన్న, అంతేకాదు ఈ ప్రాంతంలో ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అరాచకాలు, దౌర్జన్యాలు, న్యూడ్ కాల్స్ ఇలా అనేక రకాలుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని అందుకే గొంగల్లా రంజిత్ కుమార్ లాంటి నిజాయితీప రుడుకి మద్దతిస్తున్నాం. ఈ ప్రాంతం రెండు జీవ నదుల మధ్య ఉన్న ప్రాంతమైనప్పటికీ వర్గపోరు రాజకీయాలకు కుటుంబ పాలనకు ఆధిపత్య భావాజాలానికి పెట్టింది పేరు.ఇప్పటికీ గద్వాల ప్రాంతంలో అనేక సామాజిక రుగ్మతలు ప్రజలను పట్టిపీడుస్తున్నాయి. జోగులాంబ గద్వాల జిల్లా ఉద్యమంలో ముందు నడిసి జిల్లా సాధనకు కృషి చేశాడు. నడిగడ్డన పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్య సీడ్ పత్తి పంట ఇందులో నలభై మంది ఆధిపత్య కులానికి చెందిన ఆర్గనైజర్లు రైతులను మోసం చేస్తూ జలగలవలె పట్టి పీడిస్తున్న వ్యవస్థకు వ్యతిరేకంగా అనేక రకాల ఉద్యమాలు చేసి నష్టపోయిన రైతులకు పదిహేను కోట్ల రూపాయలు ఇప్పించడంలో విజయవంతం అయ్యాడు. ప్రజలను అత్యధికంగా దోపిడీ చేయడం,అంటరా నితనం, కుల వివక్ష,రాజకీయ పెత్తనంలాంటి వివక్షతలు ఇంకా ఉన్నాయంటే చాలా దుర్భరం. ఇక్కడ గొంగళ్ల రంజిత్ కుమార్ కేవలం రాజకీయం తో పాటు సంఘ సంస్కర్తవలె అలుపెరగని పోరాటం మొదలుపెట్టిండు.ఓటు చైతన్య సదస్సులు, పాదయాత్ర,పల్లెనిద్ర,మరెన్నో జన చైతన్య సదస్సులు ఏర్పాటు చేస్తూ ఒక నూతన నాయకత్వాలకు జవసత్వాలు అందించే ఒక ఉద్యమం మొదలైంది. చెమటోడ్చిన డబ్బుతో ప్రజలు ప్రేమగా అన్నం పెట్టడం,స్వంతంగా బండ్లుకు పెట్రోలు పోసుకొని కార్యక్రమాలకు హాజరుకావడం అమ్ముడయ్యే బానిసత్వానికి దూరంగా ఉంటూ ఒక అభ్యుదయ నూతన రాజకీయ వ్యవస్థ ను ఇక్కడ పునాదుల నుండి నిర్మించడం ఒక కొత్త ఒరవడి. డెబ్బై యేండ్ల ఆధిపత్య బంగ్లా పాలనకు వ్యతిరేకంగా, కొట్లాడుతూ నిఖార్సయిన బహుజనవాదిగా ముద్రపడ్డాడు గొంగళ్ల రంజిత్ కుమార్. అంబేడ్కర్, పూలే,కాన్షిరాం సిద్ధాంతల అడుగు జాడలో నడుస్తూ సమాజంలో ఒక చారిత్రక మార్పును సాధించే ఒక మహోత్తర ఉద్యమానికి మేము మద్దతు ఇవ్వడం మాకు చాలా సంతోషకరం..ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు ఉప్పల జాన్ యాదవ్,కాకతీయ యూనివర్శిటీ విద్యార్థి నాయకుడు కొత్తపల్లి మధు,శాతవాహన యూనివర్శిటీ విద్యార్థి నాయకుడు మట్టెడ శ్రీధర్, మహాత్మా గాంధీ యూనివర్శిటీ విద్యార్థి నాయకుడు మచ్చ గిరి,కపిల్ ,నగేష్,శంకర్ ,తదితరులు పాల్గొన్నారు .

## జోరుగా సాగుతున్న కారు ప్రచారం

-కౌన్సిలర్ సువర్ణమ్మ, మల్లికార్జున్ రెడ్డి



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్27/అక్షరం న్యూస్:** మండల పరిధిలో జోరుగా సాగుతున్న కారు ప్రచారం కౌన్సిలర్ సువర్ణమ్మ మల్లికార్జున్ రెడ్డి. సోమవారం అయిజ మున్సిపాలిటీలో 12వ వార్డులో ఇంటింటా ప్రచారం. జోరుగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి ఆదేశాలతో అలంపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి,కౌన్సిలర్ సువర్ణమ్మ, ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం అయిజ మున్సిపాలిటీలోని 12వ వార్డు ఇంటింటి ప్రచారం జోరుగా నిర్వహించారు. అనంతరం 12వ వార్డు కౌన్సిలర్ సువర్ణమ్మ మల్లికార్జున్ రెడ్డి ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకే ఓటు వేసి చల్ల వెంకట్రాం రెడ్డి బలపర్చిన అలంపూర్ నియోజవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అలీ,తిరుపతి, కంతం మధు రెడ్డి,రవి,వెంకటేష్,గణపతి,తిమ్మప్ప,పెద్ద బుజ్జి, పాగుంట అశోక్,సత్య,కళ్యాణ్,భాష,పాష,కృష్ణ, వీరేష్,గోపాల్, వీర శేఖర్, కుమార్ రవి,భగవంతు, రాము,రాజేష్,ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేది, గెలిచేది బీఆర్ఎస్..

- మరోసారి అధికారంలోకి బీఆర్ఎస్
- ప్రజల అభిప్రాయం మేరకు గెలిచేది బీఆర్ఎస్
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యెబూ అంజి బాబు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్27/అక్షరం న్యూస్:** మండల పరిధిలో వచ్చేది,గెలిచేది బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి బీఆర్ఎస్ ప్రజల అభిప్రాయం మేరకు గెలిచేది బీఆర్ఎస్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు అయిజ మున్సిపల్ ఎస్సి కాలనీలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యెబూ అంజి బాబు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశ పెట్టిన పథకాలే బీఆర్ఎస్ పార్టీ ని గెలిపిస్తయని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యెబూ అంజి బాబు అన్నారు. ఈ సందర్భ0గా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయుడిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అన్న బలపరిచిన అభ్యర్థి ని మనమంతా ఒక్కటై గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యెబూ అంజి బాబు,ఏసురత్నం బీఆర్ఎస్ పార్టీ నాయికలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో పూజలు చేసిన జడ్పీటిసి బొల్లం అజయ్



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) నవంబర్ 27:** మండల కేంద్రంలో శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యేగా కడియం శ్రీహరి అధిక మెజారిటీ సాధించాలని కోరుతూ సోమవారం స్వామివా రికి ప్రత్యేక పూజలు, అభిషేకం, జడ్పీటిసి బొల్లం అజయ్ దంపతులు చేశారు,ఈ సందర్భంగా జడ్పీటిసి బొల్లంఅజయ్ మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసంలో వెలిగించే దీపాలు సకల జనుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని కేదారేశ్వరుని కృప ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న బీఆర్ఎస్‌ను బొందపెట్టాలి

**- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి మారపాక రమేష్**



**జనగామ జిల్లా / రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) నవంబర్ 27 :** తొమ్మిదిన్నర సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఉన్నత విద్యనభ్యసించిన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించ కుండా వారి జీవితాలతో చెలగాటమాడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి మారపాక రమేష్ అన్నారు. సోమవారం రఘునాథపల్లి ప్రెస్ క్లబ్ భవనంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయితే ఉద్యోగాలు వస్తాయని గంపె డాశతో ఎదురు చూసిన నిరుద్యోగులకు నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లిం చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైం దన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించడానికి ప్రజలు సిద్ధమయ్యారని అన్నారు. తనను ప్రజలు ఆశీర్వదించి రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా కుట్టు మిషన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

## బొల్లికుంట గ్రామంలో కాంగ్రెస్ విస్తృత ప్రచారం



**వరంగల్ జిల్లా / కిలావ రంగల్ మండలం /అక్షరం న్యూస్ :**రేవూరి గెలుపే లక్ష్యంగా 17 డివిజన్ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ అధ్యక్షతన గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ముమ్మరంగా ప్రచారం..ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు గాన్నోజు శ్రీనివాస్ చారి.17 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ (సాల్మన్ ) ఆధ్వర్యంలో ఈరోజు బొల్లికుంట గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు గాన్నోజు శ్రీనివాస్ చారి గడప గడపకు తిరిగి పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి హస్తం గుర్తు క్రమ సంఖ్య నాలుగవ నెంబర్ పై ఓటు వేయాలని వివరించిన కాంగ్రెస్ నాయకులు గాన్నోజు శ్రీనివాస్ చారి. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రేవూరి ప్రకాష్ రెడ్డిని గెలిపించుకుంటామని బొల్లికుంట ప్రజలు భరోసానిచ్చారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కిరణ్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, పసునూరి శ్రావణ్,రాఘవరెడ్డి,వరుణ్,సుకుమార్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అవసరానికి రంగులు మారుస్తున్నా బిఆర్ఎస్, కాంగ్రెస్

**- బీజేపీ అభ్యర్థి. ఎర్రబెల్లి ప్రదీప్ రావు**



**వరంగల్ జిల్లా /తూర్పు నియోజకవర్గం /అక్షరం న్యూస్ :**డివిజన్ 26 లోగల వివేకానంద కాలేజ్, మార్కెట్ బొంద్రాయి, గౌడ వాడ, లక్ష్మీపురం స్కూల్, సాకలోల్లవాడ, మైసమ్మవీది, రామోల్ల వాడ, చార్ బౌళి ప్రాంతాల్లో తూర్పు నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు విస్తృత ప్రచారం నిర్వహించాడు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ.. రోజు రోజు కు బీజేపీ పార్టీ మరింత బలపడుతుందని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు తూర్పు ప్రాంతంలో మనుగడ లేదని, ఒక కొత్త నాయకుడిని, బిజెపి పార్టీని, ప్రజలు కోరుకుంటున్నారని చెప్పాడు. బిజెపి కొత్త పార్టీ కాదని, అనామక పార్టీ కాదని, దేశాన్ని పరిపాలిస్తున్న పార్టీ అని అన్నాడు. బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు వెకిలి మాటలు మాట్లాడుతున్నారన్నాడు. వారికి ఓటమి భయం పట్టుకుందని, ఓడిపోతామనే అంచనాకు వచ్చారని ఎద్దేవా చేశాడు. ఆ రెండు పార్టీల అభ్యర్థులను గెలిపిస్తే రౌడీయిజం పెరిగిపోతుందని, సామాన్యుడికి, వర్తక వ్యాపారులకు రక్షణ లేకుండా పోతుందని సూచించాడు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కేవలం వాళ్ళ అనుచరగనానికి మాత్రమే దక్కుతాయని, అర్హులైన పేదవారికి దక్కవని తెలిపాడు. అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని దేశాన్ని ముందుకు నడిపిస్తున్న నరేంద్ర మోడీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరాడు. మోసపోతే గోసపడతాం. భూములు కాపాడ బడాలన్న..పిల్లలకు నౌకరులు రావాలన్న..మన కష్టాలు పోవాలన్న.. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి అని ఎర్రబెల్లి ప్రదీప్ రావు కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులు శివుడికి బస్మాభిషేకం...

**-శివుడికి పూజలు చేస్తున్న భక్తులు**





**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్27/అక్షరం న్యూస్:** మండల పరిధిలోభక్తులు శివుడికి బస్మాభిషేకం. శివుడికి పూజలు చేస్తున్న భక్తులు. అయిజ పట్టణంలోని భ్రమరాంభిక, గుంత రామలింగేశ్వరస్వామి,మిట్ట రామలింగేశ్వరస్వామి, నీలకంతేశ్వరస్వామి బోయపేటలోని శివాలయం, టీచర్స్ కాలనీలోని శివాంజనేయస్వామి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. సోమవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని భ్రమరాంభిక, గుంత రామలింగేశ్వరస్వామికి అర్చకులు రఘుశర్మ ఆధ్వర్యంలో శివస్వాములు, భక్తులు శివుడికి బస్మాభిషేకం చేశారు. భారీ శివుడి విగ్రహానికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, కార్తీక దీపాలను వెలిగించారు. అయ్యప్ప స్వాములు, శివ స్వాముల భజనలతో ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది. పట్టణంలోని నరసింహకాలనీ సమీపంలోని జమ్మిచెట్టుకు భక్తులు పూజలు చేసి, దీపాలను వెలిగించి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం దేవాలయంలో మహిళలు పెద్ద ఎత్తున దీపాలు వెలిగిస్తున్నటువంటి దృశ్యాలు అదేవిధంగా గడాలి సుధాకర్ రావు కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు అందరూ అన్న ప్రసాదాలను స్వీకరిస్తున్న దృశ్యాలు పెద్ద ఎత్తున మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# మహాదేవ స్వామి ఆలయంలో కార్తీకపౌర్ణమి పూజలు





**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 27 :** కార్తికపౌర్ణమి పురస్కరించుకొని సోమవారం రఘునాథపల్లి మండలంలోని వివిధ ఆలయాల్లో తెల్లవారుజామున ప్రజలు భక్తులు ప్రత్యేక పూజలు దీపాలంకరణ చేశారు. రఘునాథపల్లి మండల కేంద్రంలో కల శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు. స్వామి వారికి కళ్యాణం.కుంకుమ పూజ తులసి పూజ కార్తీక దీపాలు వెలిగించారు.. ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళ ఉపేందర్ గుప్తా రేణుక దంపతుల నేపథ్యంలో భక్తులకు ప్రజలకు అన్నదానం ఏర్పాటు చేశారు ఆలయ చుట్టూ విద్యుత్ దీపాలు బిగించారు ఏర్పాటు చేశారు ఏర్పాటు చేశారు సందర్భంగా ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ పూజారి పి%శీ%డిపోలు శ్రీనివాస్ శర్మ. తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులుబోల్ల%శీ% అజయ్ మణికంఠ దంపతులు.స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు పేర్నే ఉషా రవి దంపతులు. ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్. కూరెళ్ళ వేద కుమార్ గుప్తా వినయ్ కుమార్ వైశ్య సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత దొరకు ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి

**- అలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి చింత స్వామి**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) నవంబర్ 27:** దళిత దొరకు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నడు జైతెలంగాణ అనని తెలంగాణ ద్రోహి కడియం శ్రీహరిని ఓడించాలని అలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి చింత స్వామి అన్నారు. సోమవారం రఘు నాథపల్లి ప్రెస్ క్లబ్ భవనంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను టీడీపి ప్రభుత్వ హయాంలో మంత్రిగా ఉన్న కడియం శ్రీహరి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని, తెలంగాణ ఉద్యమ ద్రోహి ద్రోహి కడియంకి నియోజకవర్గంలో ఓటు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాన్ని చీల్చడానికి ప్రయత్నించిన ఘనత కడియంకు ఉందని అన్నారు. మంద కృష్ణను అరెస్టు చేయించిన మాదిగ ద్రోహి కడియం అని ఆవేదన వ్యక్తం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు కడియం శ్రీహరికి ఓటు హక్కు లేదని, దళిత దొరగా వ్యవహరించే కడియం శ్రీహరిని చిత్తుగా ఓడించి ప్రజల సమస్యల పరిష్కారం కోసం అంకిత భావంతో పనిచేసే వారిని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు తనను ఆశీర్వదించి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింహం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అయన కోరారు. ఈసమావేశంలో చేపూరి రాజు, జిలకర మహేందర్, తూడి శ్రీకాంత్, గువ్వల దావీద్ తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు ప్రజల అభివృద్ధి, సంక్షేమమే నా లక్ష్యం





- ఎర్రబెలి ప్రదీప్రా రావు
- నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా కష్టాల్లో పలుపంచుకుంటా.

**వరంగల్ జిల్లా /తూర్పు నియోజకవర్గం /అక్షరం న్యూస్ :**డివిజన్ 32 లోని సుభాష్, రామ్ లక్ష్మణ్ గార్డెన్స్, ఆకారపు వీరలక్ష్మి పాఠశాల, బీరన్న కుంట రోడ్, బి.ఆర్.నగర్ ప్రాంతాల్లో తూర్పు నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రజల నుండి ప్రదీప్ రావు కు సంపూర్ణ మద్దతు లభించింది. బిజెపి కే తమ ఓటు వేస్తామని ప్రజలు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ... కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలపై తూర్పు నియోజకవర్గ ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నాడు. ప్రజలు మార్పుకోరుకుంటున్నారని, ఇంకా పాత పద్ధతుల్లోనే పరిపాలన సాగిస్తామంటె కుదరదని, ప్రజలు చైతన్యవంతులైనారని తెలిపారు. నరేంద్ర మోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లో ముందుకు పోతున్నదని, మన ప్రధాని దేశ ప్రజలకు, ముఖ్యంగా యువతకు రోల్ మోడల్ గా నిలిచారని చెప్పాడు. పరిపాలన అంటె ఎలా ఉండాలి అనే దానికి నరేంద్ర మోడీ ఆదర్శంగా నిలిచారని అన్నాడు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలన్నింటిలో కేంద్రం వాటా ఉంటున్నదన్న విషయాన్ని గమనించాలని కోరాడు. బిజెపి గెలిస్తే సంక్షేమ పథకాలు కానీ, డబుల్ బెడ్ రూం ఇండ్లు అర్హులకు మాత్రమే అందే విదంగా చూస్తానన్నాడు. పైరవీలకు తావివ్వనని హామీ ఇచ్చాడు. ప్రతీ సామాన్యుడు తన వద్దకు ఇతరుల ప్రమేయం లేకుండా నిర్భయంగా వచ్చి తమ కష్టాలు, సమస్యలు చెప్పుకోవచ్చన్నాడు. తూర్పు నయోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చాడు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానన్నాడు. ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై మాత్రమే దృష్టి పెడతానన్నాడు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, పెద్దసంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అఫ్డేవిట్‌కు ప్రత్యేకపూజలు






**హన్మకొండ జిల్లా /పశ్చిమ నియోజకవర్గం /అక్షరం న్యూస్ :**కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను దైవ సాక్షిగా తప్పకుండ అమలు చేస్తానని వరంగల్ పశ్చిమ నియజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఈ రోజు పద్మాక్షి గుట్ట సమీపంలోని ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో ఆధ్వర్యంలో కాంగ్రెస్ హామీ అఫిడవిట్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.హనుమకొండ లోని విశాల్ భవన్ లో వరంగల్ పశ్చిమ నియజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. నవంబర్ 30, 2023 న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి నేను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. ఈ సందర్భంగా నా నియోజకవర్గ ప్రజలకు ఈ కింది విధంగా ప్రమాణం చేస్తున్నాను.ఎన్నికల్లో గెలిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తప్పక అమలు చేస్తానని హామీ ఇచ్చారు, మన నియోజకవర్గ అభివృద్ధి కోసమే పూర్తిగా అంకితమవుతాను.ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాను. రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా పనిచేస్తూ, తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుతాను, నిజాయితీగా నా బాధ్యతలని నిర్వర్తిస్తానని సవినయంగా తెలియజేస్తున్నాను.అవినీతికి ఏమాత్రం తావు లేకుండా, పారదర్శకంగా పనిచేస్తూ, తెలంగాణ ప్రగతి కోసం కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. పైన పేర్కొన్న విషయాలన్నింటికి సదా కట్టుబడి ఉంటానని, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నడుచుకుంటానని ఈ అఫిడవిట్ తో మీకు హామీ ఇస్తున్నాను అని తెలిపారు.గవర్నమెంట్ ఉద్యోలందరికి పోస్టల్ బ్యాలట్ అవకాశం కల్పించకుండా మోసం చేస్తున్నారు అని తెలిపారు.వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే గా గెలిచినా వెంటనే 6 గ్యారంటీ స్కీం లను వెంటనే అమలు చేస్తానని అన్నాడు.కాబట్టి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరాడు.నగరంలో మూడుచోట్ల ఫ్లైఓవర్లు అభివృద్ధి ప్రతిపాదనలలో ఫ్లైఓవర్ల ఊసే లేదు. మీరు మర్చిపోయి ఉండవచ్చు. వరంగల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామన్నారు. పేదలకు 120 గజాల ఇళ్ళ పట్టాలెక్కడ. నగరంలో నడిబొడ్డున నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఏళ్ళు గడుస్తున్నా, శిథిలమవుతున్నా పేద వారికి కేటాయించలేదు.మా బూత్ ఏజెంట్ లను, డివిజన్ ప్రెసిడెంట్ లను అధికార పార్టీ నాయకులు ఇబ్బందులను, దాడిలు భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.మా ఏ ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పైన మళ్లీ దాడి జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదు .ఎమ్మెల్యే 20 ఏళ్లలో చేయలేని అభివృద్ధి గెలిచిన తర్వాత ఐదు సంవత్సరాలలో చేసి చూపిస్తా.ప్రజాస్వామ్యాన్ని అపహాసం చేస్తున్నారు.మీరు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటైనా నెరవేర్చారా.మీరన్నట్లుగా గ్రేటర్ అభివృద్ధికి ప్రత్యేక అథారిటి ఏర్పాటు చేశారా.ఆధునిక మార్కెట్లు ,విశాలమైన రోడ్లు,50 వేల జనాభాకు ఒక కమ్యూనిటీ హాల్ ,పార్కులు, ఎక్కడ.మాస్టర్ ప్లాన్ లేని నగరం ఎక్కడైనా ఉందా.వడ్డేపల్లి చెరువు పై కాకతీయ మిషన్ పైలాన్ ఏది.జాతీయ స్థాయిలో కాకతీయ ఉత్సవాలు జరిపిస్తున్నారా.మాజీ డిసిసిబి ఛైర్మన్ జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ... నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయిని రాజేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది, ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు, 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదు, ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను ఎందుకు భర్తీ చేయలేదు, కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చింది, ప్రజలకు అందాయి, ప్రజాస్వామ్యం కోసం నడిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అధికారంలోకి వస్తుంది, 6 గ్యారంటీలను అమలు చేస్తామన్నారు, అధికార పార్టీ బెదిరింపులకు భయపడేది లేదని అన్నాడు.ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తం రావు దాల్వి, వరంగల్ వెస్ట్ ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, అస్సాం ఎం.ఎల్.ఏ. రికుబుద్దిన్, డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, పోతుల శ్రీమాన్, సయ్యద్ విజయ శ్రీ రజాలి,టిపిసిసి అసెంబ్లి ఇంచార్జ్ సంగీత, సీనియర్ నాయకులు జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ అద్యక్షులు. యూత్ కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యూ ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడచుగా ఆశీర్వదించి గెలిపించండి

- స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)నవంబర్27:** ఆడపడచుగా తనను ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధికి పాటుపడ తానని స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో ఇందిర రోడ్ షో నిర్వహించగా మహిళలు, యువకులు డప్పు చప్పుళ్లు, కోలాటాలు,నృత్యాలతో ఇందిరకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సింగపురం ఇందిర మాట్లాడుతూ కడియం శ్రీహరి 30 సంవత్సరాల నుండి ఎమ్మెల్యే గా,మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్సీగా ఉండి ఇప్పటి వరకు ప్రజలకు ఒరగబెట్టింది ఏమి లేదని అన్నారు.ముఖ్యమంత్రి కెసిఆర్ దళితులకు మూడు ఎకరాల భూమి,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని చెప్పి ఎవ్వరికి కూడా గుంట భూమి కుడా ఇవ్వలేదని అన్నారు.కెసిఆర్ కూతురు కవిత, కొడుకు కేటీఆర్, అల్లుడు హారీష్ రావుకు మాత్రం కోట్ల రూపాయల విలువైన వందల ఎకరాల భూములను కట్టబెట్టారని అన్నారు.కేసీఆర్ కు రాబోయే ఎన్నికలలో ప్రజలు ఓటుతో తగిన గుణ పాఠం చెప్పాలని అన్నారు. ప్రజలు ఆశీర్వదించి తనను గెలిపించాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాసన్ పల్లి లింగాజీ, లింగాల జగదీష్ చందర్ రెడ్డి, ఎంపిపి మేకల వరలక్ష్మి నరేందర్ నిడిగొండ సొసైటీ ఛైర్మన్ గంగిడి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడుకోళ్ల రవి.పెర్నె ఉష రవి, అంజిరెడ్డి,గొల్లూరి పృథ్వీ, ముప్పిడి శ్రీధర్, అంజిరెడ్డి, గాదె రమేష్.మంద రమేష్, క్రాంతి కుమార్, నీలం యువరాజ్, కావటి భాస్కర్ యాదవ్ , జిడిగంటి రాజకుమార్, మినుముల యాదవ రెడ్డి, తాటికొండ వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ అభ్యర్థి మదన్మోహన్ భారీ ర్యాలీ



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 27/అక్షరంన్యూస్:** ఎల్లారెడ్డి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్మోహన్ ఎన్నికల ప్ర చారంలో దూసుకుపోతున్నారు.సోమవా రం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఏఐసీసీ ప్రతి నిధి సప్పాల్ సింగ్ తోపాటు సుమారు10 వేల మంది పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్లారెడ్డి ని యోజకవర్గ అభివృద్దే నాలక్ష్యమని గెలి చిన వెంటనే పట్టణంలోబస్ డిపో నిర్మాణా నికి చర్యలు చేపడతానని అన్నారు రా ష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అధికా రంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు 70 ఏళ్ళుగా అణచివేతకు గురైన ఎల్లారెడ్డి ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభి వృద్ధి చేస్తానని ఆయన ఈ సందర్భంగా హా మీ ఇచ్చారు నియోజకవర్గంలో నిరుద్యో గసమస్య లేకుండా ప్రత్యేక చర్యలు చేప డతానని అన్నారు గ్రామాలలో మౌలిక స దుపాయాలను కల్పించి గ్రామాల రూపురే ఖలను మారుస్తానని అన్నారు ఈ కార్యక్ర మంలో మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.